05ATP07_05ATP07.qxd 07-08-2025 PM 10:19 Page 1



## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

యాడికి, ఆగస్టు 7 ప్రభాతవార్త



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నేత కార్మికులు

నేతన్నల అభివృద్ధికి ప్రభుత్వాలు పాటుపడాలని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో వున్న గాంధీ విగ్రహానికి గురువారం సిపిఐ నాయకులు, చేనేతలు పూలమాలలు వేసి జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు, చేనేతకార్మికులు మాట్లాడుతూ దేశంలోను, రాష్ట్రంలోను వ్యవసాయం తరువాత రెండవ అతిపెద్ద రంగమైన చేనేత వృత్తిపై చేనేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతపై జిఎస్‌టి విధించి కార్మికులకు ఆర్థిక భారం మోపారన్నారు. చేనేతకు బడ్జెట్‌లో అరకొర కేటాయింపుతో అభివృద్ధి లేక చేనేత కార్మికులు నేసిన చీరలకు గిట్టుబాటు ధరలు లేక వలసలు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర బడ్జెట్‌లో చేనేతకు 5 వేల కోట్లు, రాష్ట్రంలో వెయ్యి కోట్లు కేటాయించాలన్నారు. ఇళ్లు లేని చేనేత కార్మికులకు 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. చేనేతలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడుయాదవ్, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, చేనేత రాష్ట్ర కమిటీ సభ్యులు మాయకుంట్ల మోహన్, సిపిఎం మండల కార్యదర్శి బషీర్‌అహ్మద్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, నబిరసూల్, చేనేత కార్మికులు ఆదినారాయణ, వేల్పుల శీనా, చిన్న సంజీవులు, తిరుపతయ్య, హనుమంతురెడ్డి, సూరి, హాజీపీరా పాల్గొన్నారు.

## నిమజ్జనం రోజు మద్యం షాప్‌ల బంద్‌కై వినతి



వినతిపత్రం అందచేస్తున్న జైశ్రీరామ్ భక్త మండలి సభ్యులు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

వినాయకచవితి పర్వదినం సందర్భంగా నిమజ్జనం రోజు తాడిపత్రి పట్టణంలో మద్యం షాపులు బంద్ చేయించాలని జైశ్రీరామ్ భక్తమండలి సభ్యులు గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం షాపులు తెరిచివుంచడం వల్ల కొంత మంది ఆకతాయిలు మద్యం సేవించి నిమజ్జనంలో అశ్లీల నృత్యాలు చేస్తూ ఊరేగింపు తిలకించడానికి వచ్చిన మహిళలను అనేక రకాలుగా ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. అలాగే గంధం పొడిని చల్లుతూ ప్రజల ఆరోగ్యం నాశనం చేస్తున్నారన్నారు. కావునా ఈ నెల 31వతేదీ వినాయకుని నిమజ్జనం రోజు పట్టణంలో మద్యం షాపులు బంద్ చేయాలని, అలాగే గంధం పొడిని అమ్మకుండా చర్యలు తీసుకోవాలని వారు తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ భక్త మండలి సభ్యులు రాధాకృష్ణ, లక్ష్మినారాయణ, వీరప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులుకు శుభాకాంక్షలు తెలిపిన రామాంజనేయులు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త



ఆంజనేయులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మైదుకూరు ఆంజనేయులు ఎంపిక కావడం పట్ల గురువారం రజక కార్పోరేషన్ డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. మైదుకూరు ఆంజనేయులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల సంతోషంగా వుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వీవర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు నారాయణస్వామి, పుట్లూరు మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, ఒబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ స్వామినాథన్ జయంతి వేడుకలు



స్వామినాథన్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యాలయంలో గురువారం డాక్టర్ స్వామినాథన్ 100వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ 1925 ఆగస్టు 7న తమిళనాడులోని కుంభకోణంలో జన్మించారన్నారు. ఆయన రైతుల సమస్యల పరిష్కారం కోసం ఆత్మహత్యల నివారణ కోసం దేశవ్యాప్తంగా మద్దతు ధరలను సీటు ప్లస్ 50 అమలు చేయాలని అలాగే దేశంలో 60 శాతం పైగా వ్యవసాయం మహిళలే చేస్తున్నారని మహిళలను మహిళా రైతులుగా గుర్తించాలని వీటితో పాటు భారతదేశ హరిత విప్లవాన్ని విజయవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర వహించాడన్నారు. అధిక దిగుబడి నిచ్చే వరి, గోధుమ, టమోటా, ఆలుగడ్డల వంగడాలను అభివృద్ధి చేసి ఆహార ఉత్పత్తి పెంచడంలో కృషి చేశారన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తగా పరిశోధనలు చేసి ఎన్నో కొత్త వగడాలను అభివృద్ధి చేశారన్నారు. సమాజ అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అనేక పద్ధతుల ద్వారా కృషి చేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి రాజారాంరెడ్డి, శిరీష, ఆదినారాయణ, సంజీవ, హరి, శీన, తదితరులు పాల్గొన్నారు.

## 12న బహిరంగ వేలం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాల భూముల కౌలుకు సంబంధించి ఈ నెల 12వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటలకు బుగ్గరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఇఒ రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ఆలయాలకు సంబంధించి భూములు 3 సంవత్సరాలకు మాత్రమే కౌలుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయానికి సంబంధించి వంగనూరు గ్రామ సమీపంలోని 161వ సర్వేనెంబర్‌లోని 4.52 ఎకరాలు, బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి తూట్రాళ్లపల్లి గ్రామ సమీపంలోని 61వ సర్వేనెంబర్‌లోని 5.02 ఎకరాలను కౌలుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు 1000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని ఇఒ తెలియచేశారు.

## పనులు పర్యవేక్షించిన ఎమ్మెల్యే జె.సి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఎస్‌టిపి-2 వద్ద జరుగుతున్న పనులను గురువారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేపట్టాలని వారికి సూచించారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ అధికారులు, తదితరులు వున్నారు.

## పాతకోటలో "ప్రజా దర్శిని" కార్యక్రమం



సమస్యలను తెలుసుకుంటున్న కమీషనర్ శివరామకృష్ణ

తాడిపత్రిటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

పట్టణంలోని పాతకోట వార్డు సచివాలయం పరిధిలో గురువారం "ప్రజా దర్శిని" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ హాజరై వార్డు పరిధిలోని వివిధ సమస్యలు, పరిస్థితులను సమీక్షించారు. ఇందులో భాగంగా కమీషనర్ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, రోడ్ల పరిస్థితి, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ వ్యవస్థ వంటి ప్రధాన అంశాలపై దృష్టి కేంద్రీకరించారు. అలాగే, స్థానిక ప్రజలతో సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులు, వినతులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్, వార్డు కౌన్సిలర్, డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ అధికారులు, వాటర్ సరఫరా, విద్యుత్ శాఖల సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యల్లనూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రాజమణి, శాంతమ్మ తెలియచేశారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడి-1లో గురువారం తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వైద్యాధికారి డాక్టర్ లోకేష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపే ముర్రుపాలు పట్టడం వలన వ్యాధుల భారిన పడకుండా తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా వుండటానికి తోడ్పడుతుందన్నారు. తల్లిపాలు తాపడం వలన 6 నెలల వరకు బిడ్డ వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుందన్నారు. ముర్రుపాల వల్ల కలిగే ప్రయోజనాలను తల్లిపాల విశిష్టత గురించి తల్లులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, 46 కేంద్రాల్లోని అంగన్‌వాడి టీచర్లు, లబ్ధిదారులు, తల్లులు పాల్గొన్నారు.

## రామరాజుపల్లిలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీన




కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

యాడికి, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలంలోని రామరాజుపల్లిలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు గురువారం వైకాపా నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు చేసిన మోసాలను బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి విభాగం కార్యదర్శి తలారి నాగేష్, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు ఉపేంద్రగౌడ్, జగదీశ్వర్‌నాయుడు, ప్రసాద్, మూలా రవికుమార్, మల్లికార్జున, విశ్వనాథ్, జిలాన్‌బాష, మాజీ స్టోర్ డీలర్ రషీదు, మూల హనుమంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యాడికిలో రీ కాల్ మేనిఫెస్టో కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

యాడికి, ఆగస్టు 7 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆదేశాల మేరకు బొంబాయి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో గురువారం రీకాల్ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లోని పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో చాలా మంది ప్రజలు పథకాలు అందడం లేదని తెలిపారన్నారు. కొందరు తల్లికి వందనం అర్హత జాబితా వున్నపటికీ ఇప్పటి వరకు మొత్తం జమ కాలేదన్నారు. పలుమార్లు సచివాలయాల దగ్గరకు వెళ్లి అడిగితే పడుతుందని అంటున్నారే కానీ ఇంకా తమ బ్యాంకు ఖాతాకు జమ కాలేదన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా జమ కాలేదన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ అని ప్రజలు అందరు గుసగుసలాడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్యూఅర్ కోడ్ ద్వారా ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసి బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, వార్డు సభ్యులు గజ్జి బాలపెద్దయ్య, మేకల రామచంద్ర, పేరం పరమేశ్వరరెడ్డి, దాసరి శ్రీధర్, వైసిపి నాయకులు చిట్టెంరెడ్డి బాలరెడ్డి, గజ్జి రాముడు, గుర్రాల శివయ్య, ఆకుల రమేష్‌యాదవ్, చిన్నరాముడు, కంబగిరి, రంగనాయకులు, రాజారెడ్డి, నరసింహులు, చందా శ్రీనివాసులు, పుల్లయ్య, చాంద్‌బాషా, పొంతల హరీష్, పొప్పురు రమణ, బాషా, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 11 నుంచి సత్యసాయి నీటి కార్మికులు సమ్మెలోకి




సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

కదిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త

సత్యసాయి నీటి పథకంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు లేవని అధికారులకు, మంత్రులకు విన్నవించిన ఫలితం లేకనే తప్పని పరిస్థితుల్లో కార్మికులు ఈ నెల 11 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో సత్యసాయి నీటి సరఫరా పథకం జేఏసి కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి సరఫరా పథకం ద్వారా సుమారు 1000 గ్రామాలకు, 10 లక్షల ప్రజలకు, 540 మంది కార్మికులు రాత్రి పగలు కష్టపడి తాగునీటిని అందిస్తున్నారన్నారు. కుటుంబ పోషణ, పిల్లల చదువుల ఖర్చులతోపాటు ప్రతిరోజు ప్రజలకు నీటి సరఫరా చేయాలంటే కార్మికుల వేతన కూలీ డబ్బు నుంచి ఖర్చులు పెట్టుకుని పైప్‌లైన్ వెంబడి గ్రామ గ్రామన తిరగాల్సి ఉంటుందన్నారు. అదనంగా దారి ఖర్చులకు ఇవ్వకపోగా నాలుగు నెలల వేతనం లేకపోవడంతో కుటుంబ పోషణ భారమై విధిలేని పరిస్థితుల్లోనే సమ్మెలోకి వెళ్తున్నామన్నారు. 14 రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చినా అధికారులు మాట్లాడలేని పరిస్థితిలో ఉందని, సత్యసాయి బాబా వందవ జన్మదినం ప్రతిష్ఠ, ప్రజల నీటి అవసరాలను గుర్తించుకుని కార్మికులకు మాత్రమే చెబుతున్నామని అధికారులు కూడా వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. కేటాయించిన బడ్జెట్ నుంచి వెంటనే నిధులు విడుదల చేసి నాలుగు నెలలు వేతనం ఇవ్వాలని, పథకం సక్రమ నిర్వాహణకు అవసరమైన పూర్తి బడ్జెట్‌ను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, జిఎల్.నరసింహులు, జేఏసి యూనియన్ నాయకులు వెంకటేష్, శీను, రామ్మోహన్‌రెడ్డి, రామకృష్ణ, చంద్రమోహన్, ఉత్తప్ప, అశోక్, లక్ష్మయ్య నాయక్, మోహన్ శర్మలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



ప్లకార్డులతో ర్యాలీని నిర్వహిస్తున్న చేనేత కార్మికులు

నల్లచెరువు ఆగస్టు 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గురువారం జిల్లా చేనేత ఉపాధ్యక్షులు జక్క లక్ష్మీ నారాయణ. చేనేత కార్మికులతో కలిసి చేనేత ప్లకార్డులు పట్టుకొని కే.పూలకుంట రోడ్డు నుండి వీవర్స్ కాలనీ వరకు ర్యాలీని నిర్వహించి జాతీయ చేనేత కార్మికుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా జక్కా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన చేనేత కార్మికుల కు ఉచిత విద్యుత్ 200 యూనిట్ రాష్ట్రమంతా అమలు చేశారని మంగళగిరి నందు ప్రారంభం చేశారని. అదేవిధంగా 136 చేనేత కార్మికుల పరికరాలు మంజూరు అవుతాయని. 32 వర్క్ షెడ్లు. 160 మందికి ఉచిత కరెంటు. పథకాలు అమలు పరిచి నందుకు నల్లచెరువు మండల చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నారా లోకేష్‌కు కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ. ఈ కార్యక్రమంలో చేనేత మండల అధ్యక్షులు చిప్పలమడుగు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఎం హైదర్ వలీ, తాలూకా అధ్యక్షులు డి సుబ్బయ్య, అలుగుండు చంద్ర, పి రామచంద్ర, మల్లికార్జున, బి వెంకటేసు, తదితరులు చేనేత కార్మికులు పాల్గొన్నారు,

## హెచ్.పి.గ్యాస్ ఐచర్, బొలేరో ఢీ
### - డ్రైవర్ మృతి




నుజ్జునుజ్జు అయినా బులోరా వాహనం, మృతి చెందిన వరుణ్ కుమార్

నల్లచెరువు ఆగస్టు 7, ప్రభాత వార్త

హెచ్.పీ గ్యాస్ ఐచర్, బులోరా. డి డ్రైవర్ మృతి బొలెరో వాహనం గ్యాస్ సిలిండర్ తరలిస్తున్న లారీని ఎదురుగా వస్తూ అతివేగంగా ఢీకొనడంతో బొలెరో వాహనం నుజ్జునుజ్జవరంతో పాటు వాహనం డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన మండల కేంద్రం నల్లచెరువు మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 42.వ జాతీయ రహదారి పై సంత తోపు వద్ద గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మదనపల్లి వైపు నుండి కదిరి వైపుగా వెళ్తున్న బులోరా వాహనం కదిరి వైపు నుండి మదనపల్లి వైపుగా గ్యాస్ సిలిండర్లతో వెళ్తున్న లారీని అతివేగంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో బొలెరో వాహనంలోని డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం, చిక్బల్లాపూర్ జిల్లా, శిడ్లగుట్టా తాలూకా, డబుర్ హలీ గ్రామానికి చెందిన నాగరాజు, దేవమ్మ దంపతుల కుమారుడు వరుణ్ కుమార్ డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. డ్రైవర్ గా బొలెరో వాహనంలో వెళ్తుండగా గురువారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న హెచ్.పీ గ్యాస్ సిలిండర్లతో వెళుతున్న లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టామని పోలీసులు పేర్కొన్నారు. బులోరా వాహనం గ్యాస్ సిలిండర్లతో వెళుతున్న లారీని ఢీకొనడంతో పొరపాటున గ్యాస్ సిలిండర్ లారీ బోల్తా పడి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేదని స్థానికులు భయాందోళనలు చెందారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం



గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలకు నిర్వహిస్తున్న డాక్టర్ బాలకిషోర్

నల్లచెరువు ఆగస్టు 7, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మదనపల్లి డాక్టర్ ఎస్ బాల కిషోర్ ఆధ్వర్యంలో నల్లచెరువు మండల కేంద్రంలోని దామోదర్ మిషన్ నందు గురువారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఈసీజీ. జి ఆర్ పి ఎస్. బి పి. గుండె. నొప్పి చాతి నొప్పి. గుండె దడ. ఆయాసం. కళ్ళు తిరగడం. గుండె మంట కలగడం. కాళ్ళ వాపు. చెమటలు పట్టడం వంటి సమస్యలున్న వారికి. వైద్య చికిత్స సుమారు 250. మందికి పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు.. రోగులకు పలు సూచనలు సలహాలు ఇచ్చి మండల కేంద్రంలోని నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయా గ్రామస్తులు సద్విని చేసుకున్నారు ఎంతో సంతృప్తి ఇచ్చిందని డాక్టర్ బాలకిషోర్ తెలిపారు.

## రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేయండి
### - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



మాజీ మంత్రి పల్లెను కలిసిన వైస్ ఛైర్మన్ ప్రేమనాథ్ రెడ్డి


నల్లమాడ ఆగస్టు 07 ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నూతనంగా ఎంపికైన మార్కెట్ యార్డ్ డైరెక్టర్లకు సూచించారు. గురువారం నల్లమాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన డైరెక్టర్లుగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ప్రేమ నాథ్ రెడ్డి , నిజాంఖాన్ ,కంచి సురేష్, ప్రవీణ ,మస్తానమ్మ ,నాగవేణి, నంజప్ప లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతన డైరెక్టర్లుగా ఎన్నికైన వారిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రైతుల సంక్షేమం కోసం మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గం బాగా కృషి చేసి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు కోరారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా వైస్ ఛైర్మన్ గా ఎన్నికైన సభ్యులకు ప్రభుత్వం తరఫున, నియోజకవర్గ ప్రజల తరఫున తగిన సహాయ సహకారాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి నాయకులు దొన్నికోట కేశవరెడ్డి , మైనార్టీ నాయకులు సలాం ఖాన్, కోట్ల మంజునాథరెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

- గతంలో వైసిపి ప్రభుత్వం చేనేతలకు రూ. 24 వేలు ఇచ్చి ఆదుకుంది.
- వైఎస్ఆర్సిపి చేనేత విభాగ అధ్యక్షులు ఉట్టి బాలకృష్ణ.

అనంతపురం రూరల్, అగస్ట్ 07 ప్రభాతవార్త



మగ్గం నేస్తున్న చేనేత విభాగ అధ్యక్షుడు ఉట్టి బాలకృష్ణ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతల సంక్షేమాన్ని గాలికి వదిలేసి చేనేతలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని వైఎస్ఆర్సిపి రాప్తాడు నియోజకవర్గం చేనేత విభాగ అధ్యక్షుడు ఉట్టి బాలకృష్ణ పేర్కొన్నారు. చేనేత కార్మికులకు అందరికి అయన జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేనేతల సంక్షేమము కోసం నేతన్న నేస్తం పథకం క్రింద చేనేత కార్మికులకు ప్రతి ఏడాది 24 వేల రూపాయల ఐదు సంవత్సరాల పాటు రూ. 1 లక్ష 20 వేలు అందించి చేనేత కార్మికులకు అండదండగా నిలిచిందని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి చేనేత కార్మికుల బతుకులు అతలాకుతలం అయ్యి అప్పులు చేసి వాటిని తీర్చలేక కుటుంబాలను పోషించుకోవడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనడం జరుగుతుందన్నారు. కేవలం కూటమి ప్రభుత్వము చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు మాత్రమే అందిస్తుంది తప్ప చేనేత కార్మికులకు మరి ఏమి చేయలేదన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఏ ఒక్క పథకమును తీసుకురావడం లేదని చేనేతల సంక్షేమాన్ని గాలికి వదిలేసి చేనేతలకు మేము అది చేస్తున్నాము ఇది చేస్తున్నామంటూ ప్రకటనలు చేస్తున్నారు తప్ప నేత కార్మికుల సంక్షేమానికి పాటుపడడం లేదన్నారు. ఇప్పటికైనా చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేసి చేనేత కార్మికుల కుటుంబాలకు అండగా నిలవాలన్నారు.

## 12 నుంచి 20 వరకు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం



నులి పురుగుల నిర్మూలన పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 07 ప్రభాతవార్త

అనంతరం రూరల్ మండలంలో ఆగస్టు 12 నుంచి 20 తేదీ వరకు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వాటికి సంబంధించిన పోస్టర్లను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూఅనంతపురం రూరల్ మండల పరిధిలో అంగన్వాడి కేంద్రాలు 131ఉన్నాయని 7540 చిన్నా రులు అదేవిదంగా 97 ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని 30,783 మంది విద్యార్థులు ఉన్నారు. 29 ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు ఉన్నాయని 16,861 మంది విద్యార్థులకు ఆల్బెండజ టాబ్లెట్స్‌ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి దివాకర్,మండల వైద్యాధికారి మనోజ్, మండలపరిషత్ కార్యాలయం ఏఓ శ్రీనివాసులు,విద్యాశాఖ అధికారులు వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అమడగూరులో హర్ ఘర్ తీరంగా ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలో గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. డిఆర్‌డిఏ, ఐకెపి ఆధ్వర్యంలో ఇంటింటా స్వాతంత్ర జెండా ఊరంతా పండగ నినాదంతో స్వాతంత్ర దినోత్సవం జెండా గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుండా జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి వెంకటరమణ, శంకర్‌నాయక్, హరి, అకౌంటెంట్ మమతా, అధ్యక్షురాలు మునిరత్నమ్మ, ఆల్ ఎమ్మెస్ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 07-08-2025 PM 10:20 Page 1



## ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే

రామగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త



గరిమేకల పల్లిలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎల్.నారాయణ చౌదరి, నాయకులు

ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని టిడిపి సీనియర్ నాయకులు ఎల్.నారాయణ చౌదరి అన్నారు. గురువారం మండలంలోని గరిమేకల పల్లి గ్రామంలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంసిపల్లి పంచాయితీలోని తిమ్మాపురం, ఎంసిపల్లి, గరిమేకలపల్లి, మంగాపురం గ్రామాల ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో అందించారు. గ్రామాలలో అపరిష్కృతంగా సమస్యలుంటే పరిష్కరించడం జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుందని ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతో ఒదన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇంటి పట్టాలు తదితర వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్మూర్తినాయుడు, రంగయ్య, సుధాకర, మంగాపురం ముత్యాలు, బ్రహ్మ, ఆదిశేషులు, సత్యమప్ప, రాధాకృష్ణ, సుబ్బరాయుడు, గోపాలప్ప, మూర్తి పాల్గొన్నారు.

## ఈ నెల 13న ఎంపిపి ఎన్నికకు నోటిఫికేషన్

రామగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త

రామగిరి మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 13న ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి సంజీవయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిటిసిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పంచాయితీరాజ్ యాక్ట్ ప్రకారం ఎన్నిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపిపికి మహిళ జనరల్‌గా రిజర్వేషన్ ఉంది. ఇప్పటి వరకు మూడుసార్లు నోటిఫికేషన్ విడుదలైంది. ప్రస్తుతం నాల్గవ సారి నోటిఫికేషన్ విడుదలైంది. ఎంపిటిసి సభ్యులందరికీ ఎంపిపి ఉప ఎన్నికకు సభ్యులందరు హాజరు కావాలని నోటీసులు కూడా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## శ్రీముత్యాలమ్మ దేవత దేవస్థానం హుండీ లెక్కింపు

రామగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ముత్యాలమ్మ పల్లి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ దేవత దేవస్థానంలో 72 రోజులకు హుండీ లెక్కింపుగాను రూ.6లక్షల 49వేల73 వచ్చిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో నసనకోట గ్రామస్తులు, ముత్యాలపల్లి గ్రామస్తులు, గంగంపల్లి గ్రామస్తులు, బ్యాంకు సిబ్బంది, జిల్లా సహాయ కమిషనర్, దేవదాయ శాఖ, బి.నరసింహ రాజు, ఇఓ బిఆర్ వెంకటేశులు ఇతరులు పాల్గొన్నారు.

## పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రిపాలు పట్టించాలి

- సిడిపిఓ, నాగమల్లేశ్వరి, డాక్టర్ కేశవులు.

మడకశిర టౌన్ ఆగస్టు 7 ప్రభాతవార్త.



సిడిపిఓ,నాగమల్లేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ.

ఆగస్టు ఒకటి నుంచి ఏడవ తేదీ వరకు వివిధ గ్రామాల్లో అంగన్వాడి కార్యకర్తలు సిబ్బందితో తల్లిపాల వారోత్సవాల్ని నిర్వహించారు సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ తల్లి పాల ప్రాధాన్యతను తెలియజేసే నినాదాలతో అంగన్వాడి కార్యాలయం నుండి పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ: మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది పెద్ద ఎత్తున వారం రోజుల పాటు వారోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించినందుకు ఆమె సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశిస్తూ ఆమె ప్రసంగించారు. తల్లిపాలు బిడ్డకు ఎంత శ్రేష్టమైన విషయం వివరిస్తూ బిడ్డ ఎదుగుదలకు తల్లి పాలు ఎంత ప్రాధాన్యత ఉందో అన్న అంశాలపై ఆమె ప్రసంగించారు. బిడ్డ ఆరోగ్యంగా ఎదిగినప్పుడే ఆ బిడ్డ విజ్ఞాన వంతుడిగా ఎదగగలుగుతాడు అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. బిడ్డ ఎదుగుదలకు అవసరమైన సూచనలను కూడా డాక్టర్ల అవగాహన కల్పించడం జరిగిందని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు కార్యాలయంలో జరిగిన సమావేశంలో చిన్న పిల్లల డాక్టర్ కేశవ్ బిడ్డ సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ ర్యాలీలో అంగన్వాడీ యూనియన్ నేతలు శ్రీదేవి,ఉష రాణి, పద్మ, అంగన్వాడి కార్యకర్తలు సంగీత, తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి పూజా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం ఆగస్టు 7 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్సీకి సన్మాన దృశ్యం

మండల పరిధి లోని ఆలదపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కనకనపల్లి గ్రామంలో మండల టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ సోదరులు వినయ్ గౌడ్, మంజు డిఎస్ స్వగృహంలో గురువారం జరిగిన సత్యనారాయణ స్వామి పూజ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని యువ నాయకులు మంజుతారక్, వినయ్ గౌడ్, మంజు డిఎస్ లు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి,కె.ఎన్ పల్లి సురేష్ ,మారుతి, ఉప్పార్లపల్లి శివకుమార్ ,కనకనపల్లి రామకృష్ణ, మాజీ సర్పంచ్ చంద్రప్ప, టిడిపి పంచాయతీ కన్వీనర్ ఏంజారప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## మారమ్మ దేవి ప్రధాన అర్చకులు మృతి

అమరాపురం ఆగస్టు 7 ప్రబాతవార్త



నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల పరిధి లోనివలస గ్రామం లోని వలస మారమ్మ దేవాలయ ప్రధాన అర్చకులు హనుమంతప్ప మృతి చెందారు, స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ రాష్ట్రఉపాధ్యక్షులు మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేసి ప్రధానఅర్చకుడు హనుమంతప్ప మృతదేహాన్నిసందర్శించి నివాళులు అర్పించారు, వారికుటుంబానికి ప్రగాఢసానుభూతినితెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్‌విండో అధ్యక్షుడు ఎన్ గణేష్, మండల్ కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, సర్పంచ్ హితేంద్ర నాగవేణి, పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజ్, చెరువు సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, నిరంజన్, భోజప్ప, మాజీ సర్పంచ్ డీలర్ రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మాజీ డీలర్ శివన్న, మంజునాథ్ బూత్ ఇంచార్జ్ కుమార్ స్థానిక నాయకులు డీకే నాగేంద్రప్ప కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## ఘనంగా 11వ జాతీయ చేనేత దినోత్సవం



పథకాన్ని ఆవిష్కరించి చేనేత దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

సోమందేపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త

11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హిందూపురం వైపు వెళ్ళు ప్రధాన రహదారి చేనేత సర్కిల్ నందు. చేనేత కార్మిక పతాకాన్ని చేనేత కార్మికుడు పూజారి నర్సింహులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణస్వామి మాట్లాడుతూ మనిషి మానాన్ని కాపాడే కులవృత్తి ఒక్క చేనేత వృత్తి మాత్రమేనని తెలిపారు. భారతదేశంలో ప్రధాన వృత్తి వ్యవసాయం తర్వాత రెండో ప్రధాన వృత్తి చేనేత నేడు మన రాష్ట్రంలో చేనేత వ్యవస్థ నానాటికి అస్తవ్యస్తంగా మారుతుంది దీనికి ప్రభుత్వ విధానాలే నిదర్శనం అన్నారు చేనేత కార్మికులను ఆదుకోవాలని, యువతకు ఉపాధి కల్పించాలని, వారానికి ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని, చేనేతలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, ఉపాధి హామీ పథకంలో చేనేతను చేర్చాలని, రాజకీయంగా చేనేత కార్మికుల ఎదగడానికి అవకాశం కల్పించాలని, నేటినుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సొంత ఇల్లు ఉన్నవారికి కాకుండా అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న వారికి కూలి మగ్గం నేసేవారికి చేనేత ఉచిత విద్యుత్ అందించాలని, చేనేత మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో నెలకు 2,000 రూపాయలు భృతి ఇవ్వాలని , వారు డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో దాసరి సుధాకర్, కొత్తపల్లి బెస్త కిష్టప్ప, కొత్తపల్లి కుమ్మర కిష్టప్ప, ఈడిగ నాగరాజు, మణుతూరి ఈశ్వర్, దేవంగం వెంకటేశులు, ఉడుముల నారాయణస్వామి, మాగే చెరువు శ్రీనివాసులు, బెస్త వెంకటేశులు, మారుతి నగర్ వెంకటేశ్వర్లు, ఈడిగ నరసింహులు, మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రీవెన్స్‌కు అనూహ్య స్పందన

సోమందేపల్లి ఆగస్టు 7 ప్రభాతవార్త



ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్న అధికారులు పాల్గొన్న టిడిపి నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన తల్లికి వందనం, అన్నదాత సుఖీ భవ పథకం అందని లబ్ధిదారుల కోసం మంత్రి సవితమ్మ ఆదేశాలతో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు,గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో తహసీల్దార్ మారుతి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యం లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది,ప్రజలు తమకు అందని పథకాల గురించి అధికారులకు అర్జీల ద్వారా ఫిర్యాదులు అందించగా, పలు సమస్యలకు పరిష్కారాలు చూపుతూ పలు సమస్యలకు సలహాలు ఇచ్చారు అధికారులు, ప్రత్యేక గ్రీవెన్స్ కు మండల వ్యాప్తంగా ప్రజలు మహిళలు ఎక్కువ శాతం పాల్గొని తమ సమస్యల పరిష్కారానికి సూచనలు సలహాలను తెలుసుకోవడం ఈ గ్రావెన్స్కు అనూహ్య స్పందన దక్కిందని చెప్పవచ్చును ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ వెంకటేశులు,మాజీ జడ్పీటీసీ వెంకట్రాముడు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప, హిందూపురం పార్లమెంటు టీడీపీ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్,మగేచెరువు సర్పంచ్ నరసింహులు,మేకలపల్లి ఆది,ఉప్పర బాబయ్య,నడింపల్లి రామాంజనేయులు, మహేంద్ర,బొగ్గు మోహన తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానం

వజ్రకరూరు ఆగష్టు 07 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారిని తేజస్విని

మండలంలోని గూళ్య పాళ్యం గ్రామంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమన్ని నిర్వహించారు. ముందుగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారిని తేజస్వి ని మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. నవజాత శిశువుల అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రస్తుత ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తల్లిపాల కంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేక పోయిందన్నారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆధునిక సమాజంలో చాలా మంది బిడ్డకు తల్లిపాలు పట్టడం లేదు. ఉద్యోగాలు, బిజీలైఫ్, సౌందర్యం తగ్గుతుందనే అపోహ వంటి కారణాలతో పిల్లలకు డబ్బా పాలను అలవాటు చేస్తున్నరన్నారు. ఇది శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని,ఈ పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన ఆవశ్యకత, దాని వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎం ఎల్ హెచ్ పి అనురాధ, హెల్త్ అసిస్టెంట్ బసినేని నాగరాజు, ఏ ఎన్ ఎంలు భ్రమరాంబ, జయమ్మ, ఆశా కార్యకర్తలు నీలావతి, నాగరత్నమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాంతక వ్యాధితో గుర్తుతెలియని వ్యక్తి మృతి

బత్తలపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త



ఆర్డిటి ఆసుపత్రిలో మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

మండల కేంద్రంలోని ఆర్డిటి ఆసుపత్రిలో ప్రాణాంతక వ్యాధితో గుర్తుతెలియని రోగి మృతి చెందాడని, అతని పూర్తి వివరాలు తెలియ రాలేదని మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మెడికల్ డైరెక్టర్ తెలిపిన వివరాల మేరకు ఆంజనేయులు(42) అనే రోగిని ఈనెల 2వ తేదీ సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి తీసుకువచ్చి ఆర్డిటి ఎమర్జెన్సీ వార్డులో చేర్చాడన్నారు.ఇక్కడ చికిత్స చేయగా ఆంజనేయులుకు ప్రాణాంతక వ్యాధి(రెట్రో వైరల్ డిసీజ్ వ్యాధి)గా నిర్ధారణ కావడంతో అదే రోజు రాత్రి 9గంటలకు కేర్ అండ్ సపోర్ట్ సెంటర్లోకి మార్చారన్నారు.గుర్తు తెలియని వ్యక్తి ఆర్ డి టి ఆసుపత్రిలో చేర్పించి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయాడన్నారు. దీం తో వైద్యులు రోగిని స్వస్థలము, తల్లిదండ్రుల పేర్లు అడగడానికి ప్రయత్నించగా ఎటువంటి సమాచారం ఇవ్వలేదన్నారు.తాను ఒక అనాథనని,ఒక ఊరు అంటూ లేదని, ఫుట్పాతులపై జీవనం సాగించేవాడినని తెలిపాడన్నారు. అతని వద్ద ఎటువంటి ఆధార్, ఫోన్ నెంబరు కూడా లేవన్నారు. తాము అతనికి చికిత్సలు అందిస్తుండగా వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో ఆరోగ్య పరిస్థితి విషమించి 5వ తేది మృతి చెందాడన్నారు.మృతి చెందిన వ్యక్తి గురించి బత్తలపల్లి పోలీసుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసినట్లయితే పోలీసులకు,ఆర్డిటి ఆసుపత్రికి సమాచారం ఇవ్వాలన్నారు.

## కన్నుల పండువగా సంజప్పతాత బ్రహ్మరథోత్సవం

-పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త



రథోత్సవం దృశ్యం



సంజప్పతాత విగ్రహానికి పూజలు చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మోపిడి గ్రామంలో వెలసిన సంజప్పతాత బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ శుద్ధ త్రయోదశి గురువారం సాయంత్రం కన్నుల పండువగా జరిగింది. ఉదయం సుప్రభాతం మోదలు గణపతి, నవగ్రహ పూజలు, కలశస్థాపన అనంతరం సంజప్పతాత విగ్రహానికి పంచామృతాభిషేకం, మడుగుతేరు జరుగగా మధ్యాన్నం నుండి అన్నదాన కార్యక్రమం కొనసాగింది. సాయంత్రం సంజప్పతాత ఉత్సవమూర్తిను ప్రత్యేకంగా ముస్తాబు చేసిన బ్రహ్మరథంలో కొలువుదీర్చి రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నెట్టం ధనుంజయ, ఎర్రిస్వామి, రాజకుమార్, మదమంచి వెంకటేశులు, జంగిడి గోవిందు, మోపిడి గ్రామం నుండే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి కూడా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అశ్రునయనాల మధ్య సీపీఐ నేత కామ్రేడ్ శివన్న అంత్యక్రియలు

-నివాళులర్పించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్

-అంతిమ యాత్రలో పాల్గొన వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు



నివాళులర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ తదితరులు



అంతిమ యాత్రలో పాల్గొన్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల శ్రేణులు

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

అనారోగ్యంతో కన్నుమూసిన సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎస్.శివన్న అంతక్రియలు ఉరవకొండలో గురువారం అశ్రునయనాల మధ్య పూర్తీ అయ్యాయి. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, సీపీఐ, సీపీఎం వామపక్ష భావజాలం కల్గినవారు, టీడీపీ, వైఎస్సార్‌సీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అంతిమయాత్రలో పాల్గొని శివన్నకు తుది వీడ్కోలు పలికారు. ఉదయం సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, పార్టీ అనుబంధ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పార్వతీ ప్రసాద్, పద్మావతి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎం.అశోక్‌కుమార్, బి.తేజోనాథ్, టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్, సీపీఎం నాయకులు ఎస్.మధుసూదన్, బి.జ్ఞానమూర్తి తదితరులతోపాటు దళిత నాయకులు మీనుగ గోపాల్, మల్లెల జగదీష్, హెచ్.వన్నూరప్ప, సోనియా శీనా, పాల్తూరు ఆనందరాజు తదితరులు శివన్న భౌతికకాయన్ని సందర్శించి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైకుంఠ రథంలో శివన్న పార్థీవ దేహాన్ని స్మశాన వాటికకు తరలించి సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.

## వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో చైను అపహరణ.

గోరంట్ల ఆగస్టు 7 ప్రభాతవార్త



చోరీ చేసి పరారవుతున్న అనుమానిత దొంగలు

గోరంట్ల పట్టణంలోని సింగిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే దారిలో గురువారం సాయంత్రం ఇద్దరు మహిళలు వాకింగ్ కని వెళ్తుండగా ఒక ద్విచక్రహంలో ముగ్గురు దుండగులు వారిని సమీపించి ఒక మహిళ మెడలో చైను లాక్కుని పారిపోయిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లో తెలితే పట్టణానికి చెందిన నాగిరెడ్డి భార్య శ్రీలత తో పాటు మరో మహిళ కలసి సాయంత్రం వాకింగ్ చేస్తుండగా ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనంలో ముగ్గురు వ్యక్తులు వచ్చి ఒకసారిగా స్త్రీలత మెడలోని బంగారు చైన్ ను లాక్కుని బూదిలి ప్రాంతం వైపు పరారైనట్లు బాధితులు తెలియజేశారు.

## గ్రంథాలయంలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాకూర్ వర్ధంతి వేడుకలు

తాడిమర్రి ఆగస్టు,7 (ప్రభాతవార్త)



రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పౌర శాఖ గ్రంథాలయం లో గురువారం గ్రంథాలయ అధికారి సీనా నాయక్ ఆధ్వర్యంలో విశ్వ కవి నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ రవీంద్ర నాధ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రవీంద్రనాథ్ ఠాగూర్ ఛిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన రచించిన పుస్తకాలను ప్రదర్శన నిర్వహించారు. వారు రచించిన పుస్తకాలగురించి పాఠకులకు పరిచయం చేసి ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ ఫక్రుద్దీన్, రాము,తోపాటువిద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 7, ప్రభాతవార్త

నర్సింగ్ నందు డిగ్రీ పట్టా కలిగిన వారికి జర్మనీ భాష లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆసక్తి గల యువత ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారిత అధికారి రెడ్డి బాలాజీ కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉచిత శిక్షణ వసతి కల్పిస్తూ విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి ప్రధాన కేంద్రాల నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బి ఎస్ సి పూర్తి చేసి క్లినికల్ అనుభవం కలిగిన ఎస్సీ, ఎస్టి మహిళలు 35 సంవత్సరాలు లోపు వయసుగల వారు అర్హులన్నారు. జర్మనీ భాషలో శిక్షణ అనంతరం వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ 8 నుంచి 10 నెలల వరకు ఉంటుందన్నారు. ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పాస్పోర్టు సైజు ఫోటోలు, నర్సింగ్, డిగ్రీ, ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తులను పుట్టపర్తి లోని దీన జనోద్ధారణ కాలనీ, వెస్ట్ గేటు, పెద్ద కమ్మవారిపల్లి సమీపంలో గల షెడ్యూల్ కులాల మాల సంక్షేమ సాధికారిక కార్యాలయంలో సమర్పించవచ్చున్నారు.

## ఉచిత కరెంటుతో...ఇంటింటా "చంద్ర" కాంతులు

-చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత కరెంటు -ప్రభుత్వ సాయాన్ని మరువలేం

-గోరంట్లలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు

-పాల్గొన్న మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప

గోరంట్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న చౌడేశ్వరి దేవాలయం వద్ద జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం కేంద్ర, రాష్ట్ర



సమావేశానికి హాజరైన నేత నాయకులు, కార్మికులు

ప్రభుత్వాలు ఇంత పెద్దఎత్తున నిర్వహించడం చేనేత కుటుంబాలకు ప్రతి ఒక్క కార్మికునికి ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా కొనియాడుతూ నేత కార్మికులందరూ ఏకతాటిపై వుండాలని ప్రతి ఒక్కరు నేతపని ద్వారా తమ కుటుంబాలను పోషిస్తూ ముందుకు సాగుతున్న ఇలాంటి కార్మికుల కష్టాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తించి వీరి కోసం చేనేత మగ్గాల కోసం 200 యూనిట్లు. కరెంటు మగ్గాల కోసం 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అమలు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి మాట్లాడుతూ ఆనాడు పాదయాత్రలో భాగంగా చేనేత కార్మికుల కోసం మీ అందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని మాట ఇచ్చి నేడు అమలు చేయడం వలన ఎందరో నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా వున్న నేత కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆనిమేటర్ల పై పెట్టిన కేసు కొట్టివేత

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 7 ప్రభాతవార్త :

2019లో వైసీపీ ప్రభుత్వం 20 మంది ఐకెపి యాని మేటర్ల మీద పెట్టిన కేసులను అనంతపురం కోర్టు గురువారం కొట్టి వేసినట్లు సత్య సాయి జిల్లా యూనియన్ నాయకులు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాగా ఉన్నప్పుడు కొత్తగా వచ్చిన వైసీపీ ప్రభుత్వం యానిమేటర్లను నిర్ధాక్షణంగా తొలగించాలని జీవోను తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా ఆనిమేటర్స్ అందరూ జీవోను రద్దు చేయాలని, జీతాలు అకౌంట్స్ కు వేయాలని రాజకీయ వేధింపులు తొలగింపులు ఆపాలని కలెక్టర్ ని కలవడానికి వెళ్లిన 20 మంది యానిమేటర్స్ మీద కేసు నమోదు చేశారు. సుమారు ఆరు సంవత్సరాలు పాటు నెలకు రెండు సార్లు వాయిదా వేసి అనేక ఇబ్బందులకు గురిచేశారని. అడ్వకేట్ శ్రీనివాసులు యాని మేటల్ల తరఫున వాదించి చివరకు ఆనిమేటర్లు ప్రభుత్వానికి ఎటువంటి నష్టం చేయలేదని అనంతపురం స్పెషల్ కోర్టు జడ్జి గారు కేసును కొట్టివేయడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగ కార్మికుల పట్ల కక్ష పూరిత రాజకీయాలు చేయడంతోనే ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారని ప్రభుత్వానికి నష్టం చేయాలని కించపరచాలనో పోరాటాలు చేయలేదనీ 20 మంది మీద పెట్టిన కేసును ఆరు సంవత్సరాలు తర్వాత విచారించి ఈ కేసును కొట్టేసిన జడ్జి గారికి లాయర్ శ్రీనివాస్ కు ఈ కేసులో సహకరించినటువంటి వారందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కేసులో నిందితుల గా పేర్కొన్న వారి వివరాలు అప్పటి ఉమ్మడి జిల్లా సిఐటియు అధ్యక్షులు ఈటై నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ యానిమేటర్స్ యూనియన్ అప్పటి జిల్లా అధ్యక్షులు గోరంట్ల వాసు నాయక్ ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు హనుమంత రాయుడు ,తోపాటు ముదిగుబ్బ మండలం శ్రీనివాస్, పురుషోత్తం నాయుడు, హిందూపురం అశ్వత్థ రెడ్డి, ఓడిసి వెంకటరమణ. కళ్యాణ్ దుర్గం రంగనాథ్. కంబదూర్ మారుతి. తాడిపత్రి నుంచి కంబగిరి, హనుమంత రెడ్డి, ఉమా గౌడ్, కంబగిరి రాముడు. రొల్ల మండలం నుంచి తిప్పే హనుమ, రమా నాయక్, వెంకటప్ప గారి రాజు. అమరాపురం వీరన్న. నార్పల మీసాల నల్లప్ప. కనగానపల్లి సాకే రాములు ఉన్నారు.

## గుత్తి డీజిల్‌షెడ్డులో ఉచిత వైద్య శిబిరం

గుత్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గుత్తి డీజిల్ షెడ్డులో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులకు గుంతకల్లు రైల్వే ఆసుపత్రి, గుత్తి హెల్త్ యూనిట్ సంయుక్తంగా కలిసి హెల్త్ చెకప్ చేశారు. బిపి, షుగర్, ఈసిజి, తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే ఆసుపత్రి చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ వేణుగోపాల్‌రెడ్డి, గుత్తి డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ ప్రమోద్, ఆర్థో స్పెషలిస్ట్ మురళి, గుత్తి హెల్త్ ఇన్‌చార్జ్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ హసీనా, గుత్తి, గుంతకల్లు రైల్వే ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు

గుత్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని పెన్షనర్ల కార్యాలయంలో గురువారం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 84వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గీతాంజలి కావ్యానికి సాహిత్య విభాగంలో నోబెల్ బహుమతిని పొందారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి కుల్లాయిబాబు, రామ్మోహన్, షెక్షావలి, శామ్యూల్, నారాయణరెడ్డి, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# కేంద్ర ప్రభుత్వం ఆర్‌డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు కొరకు ర్యాలీ

అమరాపురం ఆగస్టు 7 ప్రభాతవార్త



ర్యాలీ దృశ్యం

మండల కేంద్రమైన అమరావురం నందు గురువారం కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను మంజూరు చేయాలని ఆర్డిటి అభిమాన సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళితులు,బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ర్యాలీని గురువారం భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేదలపెన్నిధి పైన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ ని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అమరాపురం మండలంలోని వివిధ గ్రామాల నుండి పేద ప్రజలు,వికలాంగులు బారీ ఎత్తున అమరాపురం బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగావచ్చి కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏని మంజూరుచేయాలని స్థానిక నాయకులు డిమాండ్‌చేశారు. ఎఫ్‌సిఆర్‌ఎ మంజూరుచేసి పేదప్రజల జీవితాలను కాపాడాలని ,పేదలపెన్నిధి ఆర్‌డిటి,ప్రజలకు ఉచిత వైద్యం చేస్తున్న ఆర్డిటి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగావచ్చి స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు స్పెషల్ భూసర్వే డిప్యూటీణ తహశీల్దార్ యునాష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్డిటి అభిమాన సంఘం మరియు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ ఏ.నారాయణ, ఆర్డిటి అభిమాన సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు టి. శంకర్, చిట్నడుకు శివన్న, జెకె నరసింహమూర్తి,మెంబర్ సిద్దేశ్,రాజేష్,కాచికుంట రాజప్ప,యోగేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కెంచప్ప, సంతోష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శివకుమార్, వలసబసవరాజు, నాగరాజు,అరుణ్ కుమార్,గురుశాంతమ్మ,తులసమ్మ,జ్యోతి ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# గాంధీ హరిజన హాస్టల్‌వద్ద పాల్తూరు ఆనంద్‌రాజు నిరసన దీక్ష

**-హాస్టల్ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి డిమాండ్**

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త



గాంధీ హరిజన హాస్టల్‌వద్ద నిరసన దీక్ష చేసిన పాల్తూరు ఆనందరాజ్‌కు సంఘీభావం తెలుపుతున్న దళిత నాయకులు

ఉరవకొండ పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్‌వద్ద గురువారం హాస్టల్ కమిటీ సభ్యుడు పాల్తూరు ఆనంద్‌రాజ్ ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించారు. హాస్టల్ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని ఈ దీక్ష నిర్వహించినట్లు పాల్తూరు ఆనంద్‌రాజు తెలిపారు. హాస్టల్‌స్థలం అన్యాక్రాంతంకాకుండా పరిరక్షించుకోవడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. దళిత సంఘం నాయకులు సాయంత్రం ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ అధ్యక్షుడు గుంద్రాయప్ప, సభ్యులు, దళిత సంఘాల నాయకులు రామకృష్ణ, మీనుగ గోపాల్, మల్లెల జగదీష్, కోనాపురం ఎర్రిస్వామి, గుర్రం రామాంజినేయులు, జంపు వన్నూరుస్వామి, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, సోనియా శీనా, పెద్దముష్టూరు మధు, రామాంజినేయులు, రాము, కుమారస్వామి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

**-250 మంది గర్భవతులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త



గర్భవతులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఉరవకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని శివ రామిరెడ్డి కాలనీ లోగల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సిబ్బంది, ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి సిబ్బందితో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో 250 మంది గర్భవతులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ వినీత, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, కార్యదర్శి కె.వేదమూర్తి, రీజియన్ ఛైర్మెన్ టి.గణేష్‌బాబు, రీజియన్ కార్యదర్శి ఎస్.కృష్ణమోహన్, సి.నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ తల్లిపాలు శిశువులకు అమృతంతో సమానమని బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి ఎంతో అవసరం అన్నారు. తల్లిపాలు మాత్రమే శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయని వివిధ రకాల వ్యాధుల నుండి రక్షిస్తాయన్నారు. 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలనే ఇవ్వాలని ఆ తరువాతనే అదనపు పోషకాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోనల్‌స్థాయి క్విజ్ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ద్వితీయ బహుమతి

**-విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ, అధ్యాపకులు**

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీన కడపలోని ఎస్.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన రాయలసీమ జోన్‌స్థాయి క్విజ్ పోటీల్లో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ద్వితీయ బహుమతి లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ గురువారం తెలిపారు. సమాచారం హక్కు చట్టం అమలులోకివచ్చి 20 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఎన్.ఆర్.సి (నోడల్ రిసోర్స్ సెంటర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఈనెల 1వ తేదీన విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించగా అందులో భాగంగా అనంతపురంలోని కె.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో 6 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పాల్గొనగా అందులో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు బి.అనీల్‌కుమార్ (ద్వితీయ బీఏ), జి.వనేష్ (ద్వితీయ బీఏ), బి.ఇందు (తృతీయ బీబీఏ) ప్రథమ బహుమతిని సాధించి జోనల్‌స్థాయి పోటీలకు అర్హత సాధించి పోటీల్లో పాల్గొనగా ద్వితీయ స్థానలో నిలిచారని వివరించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎం.సిరాజ్ అలీఖాన్, అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ జి.అయ్యన్న, కామర్స్ అధ్యాపకులు బి.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.




క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ, అధ్యాపకులు

# దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవం

**-విశ్రాంత వృద్ధ చేనేత కళాకారులు 40 మందికి సన్మానం, ఆర్థిక సాయం**

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త



చేనేత కళాకారులను ఘనంగా సన్మానించి ఆర్థిక సాయం అందించిన దేవాంగ సంక్షేమ సంఘం నాయకుల దృశ్యం

ఉరవకొండ పట్టణంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవం దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కనగల రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపంలో సంఘం అధ్యక్షులు కటికం మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో పట్టణానికి చెందిన విశ్రాంత వృద్ధ చేనేత కళాకారులు 40 మందిని షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి ఒక్కొక్కరికి 1,000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వ్యవసాయం తరువాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించిన చేనేత వృత్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రెడ్డి నాగరాజు, ప్రధాన కార్యదర్శి దోనపర్తి ప్రతాప్, సహాయ కార్యదర్శి నిమ్మల ప్రసాద్, గౌరవాధ్యక్షులు కొమ్మసాని బాలచంద్ర, మిడతల విశ్వనాథ్, రెడ్డి ఆంజినేయులు, మాజీ అధ్యక్షులు చంగల మహేష్, చంగల భోజరాజు, కమిటీ సభ్యులు ఆర్.సి.ప్రసాద్, చంగల చలపతి, మోక్తం రాము, రెడ్డి ఏకాంబరి, ఉట్టి ధనుంజయ, కొత్త జయసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులందరికీ ఆర్థిక సాయం అందించాలి

**-ఉరవకొండ మాజీ ఎంపీటీసీ సిలార్ మగ్బుల్‌సాబ్**

ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త



మాజీ ఎంపీటీసీ సిలార్ మగ్బుల్ సాబ్

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం హజ్ యాత్రకు వెళ్లిన వారందరికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయల వంతున సాయం అందించాలని ఉరవకొండ మాజీ ఎంపీటీసీ సిలార్ మగ్బుల్‌సాబ్ కోరారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీను అమలు చేస్తున్నామంటూ రెండు రోజుల క్రితం కేవలం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లిన కేవలం 72 మంది హజ్ యాత్రికుల ఖాతాల్లోకి మాత్రమే లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని జమ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి ఈ ఏడాది వందల సంఖ్యలో ముస్లింలు పవిత్ర హజ్ యాత్రకు వెళ్లివచ్చి రెండు నెలలు కావస్తోంది వారందరినీ పక్కనబెట్టి కేవలం విజయవాడ నుండి వెళ్లిన వారికి మాత్రమే సాయం అందించడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మైనార్టీ సంక్షేమశాఖా మంత్రి ఎన్.మహమ్మద్ ఫరూఖ్ వెంటనే స్పందించాలని కోరారు. మైనార్టీ సంక్షేమానికి కేటాయించామని చెప్పిన 14 కోట్ల రూపాయల నుండి హజ్ యాత్రీకులందరికీ ఆర్థిక సాయం అందించాలని సిలార్ మగ్బుల్‌సాబ్ కోరారు.

# ఆత్మహత్యకు కారకుడైన విఆర్‌ఒను అరెస్ట్ చేయాలి



ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త

షేక్‌షమీనాభాను అనే యువతిని వివాహం చేసుకుంటానని మభ్యపెట్టి చివరకు ఆమె ఆత్మహత్యకు కారకుడైన గుంతకల్లు విఆర్‌ఒ షేక్‌మహమ్మద్‌వలిని తక్షణమే సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ యువతిని గర్భవతి చేసి తదుపరి మొహం చాటేశాడని ఆరోపించారు. దిక్కుతోచని స్థితిలో తనకు న్యాయం జరగలేదని ఆమె పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. అయితే గుంతకల్లులో వైద్య సిబ్బంది సైతం సరియైన చికిత్స అందించకపోవడంతోనే ఆమె మరణించిందన్నారు. ప్రభుత్వం స్పందించి ఆత్మహత్యకు కారకులైన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రామాంజనేయులు, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు రఘు, సురేంద్ర, రామకృష్ణ, రామదాస్, విశ్వనాథ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి రిజిస్టర్ లో 21 పిల్లలు ఉండేది 8 పిల్లలు ..

## 12వ సెంటర్లో బయటపడ్డ డొల్లతనం

కనేకల్లు ఆగస్టు 07 ప్రభాతవార్త




ప్రభుత్వము చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించి చిన్న వయసు లోనే విద్యాబుద్ధులు అందేలా చూడాలని ప్రభుత్వము లక్షల కోట్లు ఖర్చుపెట్టి అంగనవాడి సెంటర్లు నిర్వహిస్తుంది. కానీ కొంతమంది అంగనవాడి సిబ్బంది ధనార్జన ప్రధాన ధ్యేయంగా పనిచేస్తూ పిల్లలకు అందించే గ్రూప్లో పౌష్టికాహారాన్ని కాజేస్తున్నారు. అంగనవాడి సెంటర్లను పర్యవేక్షణ అధికారులు కొందరు అంగనవాడి కార్యకర్తలు ఇస్తాను సారంగా సెంటర్లు నిర్వహిస్తున్నారు. గురువారం సిడిపిఓ నాగమణి 9 12 14 సెంటర్లలో ఆకస్మిక తనికి నిర్వహించగా 12వ సెంటర్లలో రిజిస్టర్ను తనిఖీ చేయగా రిజిస్టర్లో 21 మంది పిల్లలు హాజరైనట్లు ఉండడం గమనించిన సిడిపిఓ పిల్లలు ఎంతమంది ఉన్నారని చూడగా కేవలం 8 మంది మాత్రమే హాజరయ్యారు అని సిడిపివో తెలిపారు. పలు సెంటర్లలో ఇలాగే జరుగుతుందని తెలియడంతో సెంటర్లను తనిఖీ చేయడానికి వెళ్ళామన్నారు 12వ సెంటర్లో డొల్లతనాన్ని పై అధికారులకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. గత నెలలో కూడా చాలా సెంటర్లో పని వేళలో సెంటర్లకు తాళాలు వేసి వెళ్లిన కార్యకర్తలకు సిడిపిఓ మెమో కూడా జారీ చేశారు. అయినా కొంతమంది కార్యకర్త లలో మార్పు రాలేదు.అంగనవాడి సెంటర్లలో పనివేళలో పాటించకుండా రిజిస్టర్ తగ్గట్టుగా పిల్లలు లేకపోయినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిడిపిఓ హెచ్చరించారు.

# సచివాలయం విఆర్‌ఒ మహమ్మద్‌వలి అరెస్ట్

గుంతకల్లు, ఆగస్టు 7 ప్రభాతవార్త



విఆర్‌ఒ మహమ్మద్‌వలిని అరెస్ట్ చూపుతున్న పోలీసులు

పట్టణంలోని భాగ్య నగర్ సచివాలయంలో విఆర్‌ఒగా పనిచేస్తున్న మహమ్మద్‌వలిని వన్ టౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక సోఫియా కాలనీలో నివానముంటున్న షేక్‌పీర్‌భాషకు ఇద్దరు కూతుళ్లు. పెద్దకూతురు షేక్‌షమీంభానును రాయచూరుకు చెందిన షామిన్‌హుస్సేన్‌కు ఇచ్చి ఆరేళ్ల క్రితం వివాహం చేశారు. వీరికి ఒక కుమారుడు. భర్తతో మనస్పర్ధలు కారణంగా విడాకులు తీసుకొని తల్లిదండ్రుల వద్ద వుంటోంది. 2023లో రేషన్ కార్డులో తన కుమారుని పేరు ఎక్కించాలని భాగ్యనగర్ సచివాలయానికి వెళ్ళింది. అక్కడ విఆర్‌ఒగా పని చేస్తున్న మహమ్మద్‌వలి ఆమెకు పరిచయమై తరచుగా ఫోన్‌లో మాట్లాడుకునేవారు. ఆమెకి లేనిపోని ఆశలు కల్పించి 2024లో మహమ్మద్‌వలి షమీంభానును రెండవ వివాహం చేసుకున్నాడు. అంతేకాకుండా ఆమె వద్ద నుండి 2 లక్షల విలువచేసే నగలు తీసుకుని తాకట్టు పెట్టాడు. రెండవ వివాహం విషయం తెలుసుకున్న మహమ్మద్‌వలి మొదట భార్య నూర్జహాన్ వెళ్లి షమీంభానుతో గొడవకు దిగింది. ఈ విషయంపై వీరిమధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. గర్భం దాల్చిన షమీంభానును మహమ్మద్‌వలి నిర్లక్ష్యం చేసేవాడు. గోల్డ్ లోన్ డబ్బులు కట్టడానికి కష్టంగా వుందని, తనను కాపురానికి తీసుకువెళ్లాలని భర్తను బ్రతిమాలింది. తనకు సంబంధం లేదని, నువ్వు నాకు వద్దని, ఎక్కడికైనా వెళ్లి చావు అని భర్త అనడంతో మనస్థాపం చెందిన షమీంభాను విషపు గుళికలు మింగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పరిస్థితి విషమించి మృతి చెందింది. షమీంభాను తండ్రి ఫిర్యాదు మేరకు మహమ్మద్‌వలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ బి.మనోహర్ తెలిపారు.

# గుండెపోటుతో సిఆర్‌ఎంటి బాబావలి ఆకస్మిక మృతి

కొత్తచెరువు ఆగస్టు 7 ప్రభాతవార్త.



మృతుడు బాబావలి పాత చిత్రం

కొత్తచెరువు మండలంలో ఎం ఆర్ సి లో సి ఆర్ఎం టి గా (క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్) గా పనిచేస్తున్న బాబా వలి మండల పరిధిలోని కొత్త దేవరపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ లీవ్ పెట్టడంతో ఆయన గురువారం పాఠశాలలో డిప్యూటేషన్ పై విధులు నిర్వర్తిస్తుండ గా ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే ఆకస్మిక మృతి చెందారు అక్కడ గ్రామస్తులు ద్వారా ఈ విషయం తెలిసిన వెంటనే సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ దేవరాజు,మండల విద్యాధికారులు జయచంద్ర ,సోమశేఖర్ నాయుడు మరియు ఉపాధ్యాయులు ఆర్ చంద్ర ఎల్ చంద్రమోహన్ ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు అక్కడికి చేరుకోవడం జరిగింది గుండెపోటుతో మృతి చెందిన బాబావలి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఓదార్చి వారికి ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఏపీసి దేవరాజు తెలియజేయడం జరిగింది. మట్టి ఖర్చులకు గాను 15 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

# లార్వా కట్టడికి చెరువుల్లోకి చేపలు

గోరంట్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త



చెరువులోకి చేపలు వదులుతున్న దృశ్యం

జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు గోరంట్ల మండలంలోని పలు చెరువులతో పాటు చిత్రావతి నది పరి వాహక ప్రాంతా ల్లోని నీటిలో దోమలు వృద్ధి చెందకుండా వాటి నివారణ కోసం మలేరియా వైద్యాధికారులు గురువారం చేపలను నీటిలో వదిలారు. ఈ సందర్భంగా రావికుంట చిత్రావతి నది పరివాహక ప్రాంతాల్లో, కొండాపురం రెడ్డిచెరువు కట్ట వద్ద దోమల లార్వాలను తినే గంబూసియా చేపలను వదలడం జరిగింది. ఈ చేపలు దోమ లార్వాలను తినడం వల్ల దోమల వాప్తిని నియంత్రించడంతో పాటు మలేరియా, డెంగీ వ్యాధులను అరికట్టవచ్చని వైద్యాధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి శివన్న, సూపర్‌వైజర్ గంగాధర్, కొండాపురం పంచాయతీ కార్యదర్శి సోమశేఖర్, ఆరోగ్య కార్యకర్తలు రంగనాథ్, శ్రీకాంత్, చెన్నారెడ్డి, చెన్నకేశవరెడ్డి, కరిష్మా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**-తల్లిపాల వారోత్సవాల ముగింపులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి**

గోరంట్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త



ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్

పుట్టిన బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వడమే తల్లికి బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడి సూపర్‌వైజర్ నాగరాణి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల చివరిరోజులో భాగంగా అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రతి నెలా మొదటి బుధవారం జరుపుకొనే సామాజిక వేడుకలో భాగంగా గురువారం గోరంట్ల మండలంలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించినట్లు సూపర్‌వైజర్ నాగరాణి తెలిపారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ ఏరియా మరియు బోయవీధి అంగన్‌వాడి సెంటర్లలో జరిగే సామాజిక వేడుకలో సూపర్‌వైజర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గర్భవతులు బాలింతలు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాపించాలని, బిడ్డకు 6 నెలలు నిండేవరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని దీనివలన బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా వుంటుందని, తల్లిపాలు బిడ్డకు బ్యాలెన్స్డ్ డైట్ అని, బిడ్డకు కావాల్సిన అన్ని పోషకాలు తల్లిపాలలో వుంటాయన్నారు. పోతపాలు తాగించడం బిడ్డకు ప్రమాదకరమని అవగాహన కల్పించారు. అంతే కాకుండా తల్లి బిడ్డకు పాలివ్వడం వలన తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు నారాయణమ్మ, ఈశ్వరమ్మ, సహాయకులు అరుణ, శారదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి సభ్యులు రమేష్ యాదవ్ పై దాడి అమానుషం

**- వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు**

బెలుగుప్ప, ఆగస్టు 7 ప్రభాతవార్త



వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర శాసన మండల సభ్యులు రమేష్ యాదవ్ పై టిడిపి నేతలు చేయడం హేయమైన చర్య అని వైయస్సార్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రమేష్ యాదవ్ పై జరిగిన దాడి మాత్రమే కాదని రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల మీద జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదన్నారు. వైసీపీ బీసీలకు పెద్ద పీట వేస్తూ బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి రమేష్‌ను గుర్తించి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇచ్చాడని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తిపై దాడిని వైఎస్ఆర్సిపి వ్యతిరేకిస్తోందని తెలిపారు. పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలన్నారు. ఈ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థినులకు యూనిఫామ్ అందజేసిన ప్రధానోపాధ్యాయులు టిడిపి నాయకులు

బెలుగుప్ప, ఆగస్టు 7 ప్రభాతవార్త



విద్యార్థినులకు యూనిఫామ్ అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు, టిడిపి నాయకులు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకట ప్రసాద్, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో పీర్ ఎడ్యుకేటర్ కార్యక్రమం నిర్వహించారు. పీర్ ఎడ్యుకేటర్ కార్యక్రమం కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థులను, ఎస్సీ కాలనీ ఎంపీపీ స్కూల్‌లో ఇద్దరు విద్యార్థులను, అలాగే కేజీబీవీ పాఠశాలలో ముగ్గురు విద్యార్థినులను ఎంపిక చేసి వారికి యూనిఫామ్‌లను అందించారు. అనంతరం ఏఎన్ఎం విద్యార్థినీలకు ఆరోగ్యం మీద అవగాహన కల్పించి, రోగాలు రాకుండా ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలో తెలియజేశారు. పాఠశాలలో ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే పాఠశాలలో అడిగి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, శేఖర్, పిఈటి గోపాల్ రెడ్డి, ఏఎన్ఎం రాధా, ఆశా వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర తెలుగుదేశం రైతు అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు

**పిడి హళ్లి సిద్దేశ్వర స్వామి దేవాలయం వద్ద జన్మదిన వేడుకలు**

**- హాజరైన తెలుగుదేశం పార్టీ ప్రముఖులు**

అగళి, ఆగస్టు 7 ప్రభాతవార్త



జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న మిత్రులు

మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం కుంబర నాగేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి సురేష్ జన్మదిన వేడుకలు రొళ్ల మండలం పిడి.హళ్లి సిద్దేశ్వర స్వామి దేవాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు నియోజకవర్గం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్నేహితులు హాజరైన సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేస్ మాట్లాడుతూ.. నాపైన అభిమానంతో తిరుమల దేవరపల్లి కొండల్లో నెలకొన్న సిద్దేశ్వర స్వామి దేవాలయం వద్ద వేడుకలు జరుపుకుంటున్న వందలాది మంది హాజరైన నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి నాపైన అపారమైన గౌరవం ఉంచి రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధిగా గతంలో నియమించారని, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అగళి ఎంపిపి రేణుకా కామరాజు, సింగిల్‌విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కౌన్సిలర్లు నాగేంద్ర బృందం, తెలుగుదేశం పార్టీ రొళ్ల కన్వీనర్ ఈరన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ జడ్పిటిసిలు, నాయకులు పాల్గొన్నారు. పాండురంగప్ప, భరత్, మారుతి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, భూతరాజు, మంజునాథ్, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, రామకృష్ణ, వందలాది మంది అభిమానులు పాల్గొన్నారు.



హాజరైన తెలుగుదేశం ప్రముఖులు

# సిపిఐ కార్యదర్శిగా గోపాల్, సహాయ కార్యదర్శిగా నరసింహులు ఏకగ్రీవ ఎన్నిక

కళ్యాణదుర్గం, ఆగస్టు 7 ప్రభాతవార్త



సిపిఐ నూతన కార్యవర్గంలో కార్యదర్శి,సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ప్రతినిధులు

కళ్యాణదుర్గం నియోజకవర్గం.. సిపిఐ కార్యదర్శిగా గుంతపల్లి గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థి దశమించి ఏఐఎస్ఎఫ్ లో చురుగ్గా పనిచేస్తూ యూత్ ఫెడరేషన్ లో తన వంతు బాధ్యతను స్వీకరించి పనిచేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం సిపిఐ కార్యదర్శిగా మూడోసారి ఎన్నికయ్యారు. తన పట్ల బాధ్యత ఉంచి కార్యదర్శిగా ఎన్నుకున్న నియోజకవర్గ సిపిఐ కార్యకర్తలకు , గ్రామశాఖల ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ముున్ముందు నియోజకవర్గంలో పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పోరాటం నిర్వహిస్తానని తెలిపారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన నరసింహులు కూడా పార్టీకి నిబద్ధత పని చేస్తారని ప్రకటించారు.

